रेलवे भर्ती बोर्ड | RAILWAY RECRUITMENT BOARD
सीईएन ०१/२०२६ सहायक लोको पायलट (एएलपी) के पद पर भर्ती
CEN 01/2026 Recruitment of Assistant Loco Pilot (ALP)

Test Date	03/11/2026
Test Time	4:00 PM - 5:00 PM
Subject	RRB ALP 2026 CBT 1

*** Note**
Correct Answer will carry 1 mark per Question.
Incorrect Answer will carry 1/3 Negative mark per Question.

1. Options shown in green color with a tick icon are correct.
2. Chosen option on the right of the question indicates the option selected by the candidate.

Section : **RRB ALP**

Q.1 ఈ ప్రశ్నలో, క్రింద ఇవ్వబడిన కోడ్‌లు మరియు తదుపరి షరతుల ఆధారంగా అక్షర కోడ్‌లను ఉపయోగించి ఒక సంఖ్యలు/చిహ్నాల సమూహానికి కోడ్ ఇవ్వబడింది. ఆ షరతులకు అనుగుణంగా ఉండే సరైన కోడ్‌ల కలయికే మీ సమాధానం. ఒకవేళ ఏ షరతులూ వర్తించకపోతే, పట్టికలో ఇచ్చిన విధంగా సంబంధిత సంఖ్య/చిహ్నం యొక్క కోడ్‌లను నేరుగా అనుసరించాలి.

సంఖ్య/చిహ్నం 7 & 8 $ # @ * 4 ? %

కోడ్ I H A K M J S W Y F

షరతులు –
(i) మొదటి మూలకం ఒక చిహ్నం మరియు చివరి మూలకం ఒక సంఖ్య అయితే, మొదటి మరియు చివరి మూలకాల కోడ్‌లను పరస్పరం మార్చండి.
(ii) రెండవ మరియు మూడవ మూలకాలు రెండూ సంఖ్యలు అయితే, మూడవ మూలకాన్ని రెండవ మూలకం యొక్క కోడ్‌గా కోడ్ చేయండి.
(iii) నాల్గవ మూలకం ఒక చిహ్నం మరియు ఐదవ మూలకం ఒక సంఖ్య అయితే, రెండు మూలకాలను ©గా కోడ్ చేయండి.

ఈ క్రింది సంఖ్య-చిహ్నాల సమూహానికి కోడ్ ఏమిటి?
7 & 8 $ #

Ans
- ✔ A. IHAKM
- ✘ B. IHYKM
- ✘ C. IHAKW
- ✘ D. IFAKM

Q.2 వాసు పాయింట్ A నుండి ప్రారంభమై, తూర్పు వైపు 47 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను ఎడమవైపుకు తిరిగి 41 km డ్రైవ్ చేసి, ఎడమవైపుకు తిరిగి 64 km డ్రైవ్ చేస్తాడు. అతను ఎడమవైపుకు తిరిగి 65 km డ్రైవ్ చేస్తాడు. అతను చివరి ఎడమ మలుపు తీసుకుని, 17 km డ్రైవ్ చేసి, పాయింట్ P వద్ద ఆగతాడు. మళ్లీ పాయింట్ A కి చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశలో డ్రైవ్ చేయాలి? (పేర్కొనకపోతే, అన్ని మలుపులు 90 డిగ్రీల మలుపులు మాత్రమే.)

Ans
- ✔ A. ఉత్తరానికి 24 km
- ✘ B. ఉత్తరానికి 25 km
- ✘ C. దక్షిణానికి 27 km
- ✘ D. దక్షిణానికి 26 km

Q.3 ఈ క్రింది ఉదాహరణలను వాటి సంబంధిత సమూహాలతో జతపరచండి.

జీవి	సమూహం
1. మార్సాంటియా	A. థాలోఫైటా
2. ఫెర్న్స్	B. బ్రయోఫైటా
3. స్పైరోగైరా	C. పెరిడోఫియా

Ans
- ✔ A. 1-B, 2-C, 3-A
- ✘ B. 1-A, 2-B, 3-C
- ✘ C. 1-C, 2-B, 3-A
- ✘ D. 1-B, 2-A, 3-C

Q.4 ఈ ప్రశ్నలో, ఒక ప్రశ్నను అనుసరించి (I) మరియు (II) అనే రెండు ప్రకటనలు ఉంటాయి. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటనలలో అందించిన డేటా సరిపోతుందా లేదా అని మీరు నిర్ణయించుకోవాలి. రెండు ప్రకటనలను చదివి తగిన సమాధానాన్ని నిర్ణయించండి.
5 ధ్రువాలలో, A, W, V, G మరియు E ఒక్కొక్కటి వేర్వేరు ఎత్తును కలిగి ఉంటాయి, వీటిలో ఏ ధ్రువం అత్యంత పొట్టి?
(I) G అనేది మూడు ధ్రువాల కంటే మాత్రమే పొట్టి. A అనేది W కంటే పొడవు.
(II) G అనేది E కంటే పొడవు.

Ans
- ✔ A. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలు కలిపి సరిపోతాయి (కేవలం ప్రకటన I లేదా ప్రకటన II మాత్రమే కాదు).
- ✘ B. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలు కలిపి కూడా **సరిపోవు.**
- ✘ C. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి కేవలం 'ప్రకటన I'లోని డేటా మాత్రమే సరిపోతుంది, కానీ 'ప్రకటన II'లోని డేటా సరిపోదు.
- ✘ D. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి కేవలం 'ప్రకటన II'లోని డేటా మాత్రమే సరిపోతుంది, కానీ 'ప్రకటన I'లోని డేటా సరిపోదు.

Q.5 ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'LASH' అనేది '62'గా మరియు 'MOVI' అనేది '43'గా కోడ్ చేయబడ్డాయి.
అదే కోడ్ భాషలో 'XRGC'కి గల కోడ్ ఏమిటి?

Ans
- ✘ A. 51
- ✘ B. 52
- ✘ C. 57
- ✔ D. 50

Q.6 'A' అంటే '÷', 'B' అంటే '×', 'C' అంటే '+' మరియు 'D' అంటే '−' అయితే, కింది సమీకరణంలో ప్రశ్నార్థకం '?' స్థానంలో ఏమి వస్తుంది?

16 B 3 D 38 A 19 C 18 = ?

Ans
- ✘ A. 62
- ✘ B. 68
- ✘ C. 66
- ✔ D. 64

Q.7 ఒకవేళ రెండు సంఖ్యల మధ్య 'అనుపాత మధ్యమం' 24 గా ఉండి, అందులో ఒక సంఖ్య 6 అయితే, రెండవ సంఖ్య ఎంత?

Ans
- ✘ A. 12
- ✔ B. 96
- ✘ C. 48
- ✘ D. 144

Q.8 ఒక పేరెంట్ పిల్లల ఫ్యూచర్ ఫండ్‌లో సంవత్సరానికి 10% చొప్పున కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టాడు. సంవత్సరానికి ఒకసారి తిరిగి లెక్కించే పద్ధతిలో 2 సంవత్సరాల తర్వాత, చక్రవడ్డీ క్రింద లభించే మొత్తం, బారువడ్డీ పద్ధతిలో లభించే మొత్తం కంటే ₹50 ఎక్కువగా ఉంది. అయితే, ఆ అసలు పెట్టుబడి (₹లలో) ఎంత?

Ans
- ✘ A. 12,500
- ✘ B. 2,500
- ✘ C. 10,000
- ✔ D. 5,000

blackbook

Q.9 ఈ క్రింది వాటిలో, వసంతకాలంలో వేర్ల నుండి మొగ్గలకు చక్కెరలను రవాణా చేయడానికి గల కారణం ఏమిటి?

Ans

✔ A. సుప్తావస్థ(డార్మెన్సీ) తర్వాత పెరగడానికి మొగ్గలకు శక్తి అవసరం

✘ B. నీటిని గ్రహించడానికి వేర్లకు చక్కెరలు అవసరం

✘ C. కిరణజన్య సంయోగక్రియ కోసం పత్రాలకు ఖనిజాలు అవసరం

✘ D. కాండాలు అదనపు ఖనిజాలను నిల్వ చేస్తాయి

Q.10 ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా ఒక నిర్దిష్ట మార్గంలో **MKIM** అనేది **QOMQ**కి సంబంధించినది. అదే విధంగా, **JHFJ** అనేది **NLJN**కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించి ఇచ్చిన ఐచ్ఛికాలలో **DBZD** దేనికి సంబంధించినది?

Ans

✘ A. HECH

✔ B. HFDH

✘ C. HGCJ

✘ D. HFCH

Q.11 క్రింది వాటిలో, ఇచ్చిన శ్రేణిని తార్కికంగా పూర్తిచేసి ప్రశ్నార్థకాన్ని (?) భర్తీ చేయు అక్షర-సంఖ్య సమూహం ఏది?

RNI26 QMH37 PLG48 OKF59 ?

Ans

✘ A. NJF71

✔ B. NJE70

✘ C. NJF70

✘ D. NJE71

Q.12 **What best describes the role of the principal axis in the formation of images by a concave mirror?**

Ans

✔ A. It acts as a reference line passing through the center of curvature and the pole

✘ B. It is a line perpendicular to the mirror surface at the pole only

✘ C. It passes through the focus and pole but not the center of curvature

✘ D. It is the tangent to the mirror at the center of curvature

Q.13 E, F, G, H, W, X మరియు Y అనే ఏడుగురు స్నేహితులు ఉత్తరాభిముఖంగా ఒక సరళ రేఖలో కూర్చున్నారు. F కి ఎడమవైపున ఒక వ్యక్తి మాత్రమే కూర్చున్నాడు. E మరియు F ల మధ్య ఇద్దరు వ్యక్తులు మాత్రమే కూర్చున్నారు. G మరియు W ల మధ్య ఇద్దరు వ్యక్తులు మాత్రమే కూర్చున్నారు. E కి తక్షణ ఎడమవైపున W కూర్చున్నాడు. H కి తక్షణ కుడివైపున X కూర్చున్నాడు. అయిన వరుస ఎడమ చివర నుండి మూడవ స్థానంలో ఎవరు కూర్చున్నారు?

Ans

✘ A. E

✔ B. Y

✘ C. W

✘ D. X

Q.14 **What happens to the pH of the pure water when hydrochloric acid is added to it?**

Ans

✔ A. pH of the solution decreases

✘ B. pH of the solution becomes neutral

✘ C. pH of the solution stays unchanged

✘ D. pH of the solution increases

Q.15 1976 నాటి 42వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగ ప్రవేశిక(పీఠిక)లో ఈ క్రింది వాటిలో ఏ పదం చేర్చబడింది?

Ans

✘ A. సౌభ్రాతృత్వం

✔ B. సమగ్రత

✘ C. గౌరవం

✘ D. న్యాయం

blackbook

Q.16 ఒక దుకాణదారుడు 57 డజన్ల వస్తువులను ఒక్కో డజను ₹720 చొప్పున కొంటాడు. అతను ప్రతి వస్తువును ₹81 చొప్పున అమ్మినచో, అతని లాభ శాతం ఎంత?

Ans

✔ A. 35%

✘ B. 37%

✘ C. 33%

✘ D. 34%

Q.17 H, I, J, K, U మరియు V అనే ఆరుగురు వ్యక్తులు ఒకే భవనంలోని ఆరు వేర్వేరు అంతస్తులలో నివసిస్తున్నారు. భవనంలోని దిగువ అంతస్తుకు సంఖ్య 1, దాని పై అంతస్తుకు సంఖ్య 2 మరియు అంతకు సంఖ్య 6 వరకు సంఖ్యలు ఇవ్వబడ్డాయి. I కి క్రింద U మాత్రమే నివసిస్తున్నారు. K మరియు I మధ్య ముగ్గురు వ్యక్తులు మాత్రమే నివసిస్తున్నారు. V ఒక సరి సంఖ్య గల అంతస్తులో నివసిస్తున్నారు. J ఒక బేసి సంఖ్య గల అంతస్తులో నివసిస్తున్నారు కానీ అంతస్తు సంఖ్య 5లో కాదు. H కి కింద ఎంతమంది వ్యక్తులు నివసిస్తున్నారు?

Ans

✘ A. ముగ్గురు

✘ B. ఇద్దరు

✔ C. నలుగురు

✘ D. ఒకరు

Q.18 క్రింది వాటిలో, ఇచ్చిన శ్రేణిని తార్కికంగా పూర్తిచేసి ప్రశ్నార్థకాన్ని (?) భర్తీ చేయు అక్షర-సంఖ్య సమూహం ఏది?
CLX 13 GOS 9 KRN 5 ? SXD -3

Ans

✘ A. NWI 2

✘ B. OUJ 1

✔ C. OUI 1

✘ D. OVI 2

Q.19 నిఖిల్ పాయింట్ A నుండి బయలుదేరి దక్షిణం వైపు 10 km ప్రయాణిస్తాడు. అతను అప్పుడు ఎడమవైపుకు తిరిగి, 14 km ప్రయాణించి, మళ్ళీ ఎడమవైపుకు తిరిగి 13 km ప్రయాణిస్తాడు. అతను అప్పుడు ఎడమవైపుకు తిరిగి 17 km ప్రయాణించి, చివరిగా ఎడమవైపుకు తిరిగి, 3 km ప్రయాణించి P బిందువు వద్ద ఆగుతాడు. అతను మళ్ళీ A బిందువును చేరుకోవడానికి ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశలో ప్రయాణించాలి? (ప్రత్యేకంగా పేర్కొనకపోతే, అన్ని మలుపులు 90-డిగ్రీల మలుపులే అయి ఉండాలి.)

Ans

✘ A. పశ్చిమానికి 6 km

✔ B. తూర్పునకి 3 km

✘ C. పశ్చిమానికి 7 km

✘ D. తూర్పునకి 6 km

Q.20 ప్రకటిత ధర ₹2000 లుగా ఉన్న ఒక కుర్చీపై వరుసగా 15% మరియు 10% తగ్గింపులు ఇచ్చినట్లయితే, వినియోగదారుడు చెల్లించే 'తుది ధర' ఎంత?

Ans

✘ A. ₹1500

✘ B. ₹1550

✘ C. ₹1600

✔ D. ₹1530

Q.21 '+' మరియు '−' లను పరస్పరం మార్చి, అలాగే '×' మరియు '÷' లను పరస్పరం మార్చితే, క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏది వస్తుంది?

105 − 117 × 9 + 14 ÷ 4 = ?

Ans

✘ A. 68

✘ B. 65

✔ C. 62

✘ D. 64

blackbook

Q.22 క్రింద రెండు సంఖ్యా సమితులు ఇవ్వబడ్డాయి. ప్రతి సంఖ్యల సమితిలో, మొదటి సంఖ్యపై ఒక నిర్దిష్ట గణిత పరిక్రియ చేయడంతో రెండవ సంఖ్యను పొందుతాము. అదేవిధంగా, రెండవ సంఖ్యపై ఒక నిర్దిష్ట గణిత పరిక్రియ చేయడంతో మూడవ సంఖ్యను పొందుతాము మరియు మిగిలినవి ఈ విధంగానే ఉంటాయి. ఇచ్చిన ఐచ్చికాలలో ప్రశ్నలోని అదే పరిక్రియల సమితిని ఏది అనుసరిస్తుంది?
(గమనిక - పరిక్రియలకై రెండు/మూడు అంకెల సంఖ్యను విడివిడి అంకెలుగా విడగొట్టలేము. ఉదా. 37 తర్వాత 10 వస్తే, దానిని (3 + 7 = 10) అని అంకెలను విడదీసి కూడకూడదు. 37 అనే పూర్తి సంఖ్యపైనే ఏదైనా లెక్క చేయాలి)
25 - 31 - 19 - 95
41 - 47 - 35 - 175

Ans
- ✔ A. 17 - 23 - 11 - 55
- ✘ B. 39 - 46 - 34 - 204
- ✘ C. 40 - 45 - 33 - 165
- ✘ D. 12 - 18 - 4 - 24

Q.23 ఒక కుళాయి 6 గంటల్లో ఒక ట్యాంకుని నింపుతుంది. మరొక కుళాయి 7 గంటల్లో పూర్తి ట్యాంకుని ఖాళీ చేస్తుంది. ప్రారంభంలో ట్యాంక్ ఖాళీగా ఉండి, రెండు కుళాయిలు కలిపి తెరవబడితే, ట్యాంకులో సగం నింపడానికి ఎంత సమయం(గంటలలో) పడుతుంది?

Ans
- ✘ A. 14
- ✘ B. 28
- ✔ C. 21
- ✘ D. 42

Q.24 ఒక వ్యాపారి, ఒక వస్తువును ₹200 లకు కొనుగోలు చేసి, దానిని ₹220 లకు ఒక చిల్లర వ్యాపారికి మరియు ఆ చిల్లర వ్యాపారి దానిని ₹242 లకు ఒక వినియోగదారునికి అమ్మినప్పుడు, అసలు 'కొనుగోలు ధర' నుండి 'తుది అమ్మకపు ధర' వరకు మొత్తం లాభ శాతం ఎంత ఉంటుంది?

Ans
- ✘ A. 20%
- ✔ B. 21%
- ✘ C. 22%
- ✘ D. 10%

Q.25 ఈ క్రింది అక్షరాల శ్రేణిని పరిశీలించి, ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

(ఎడమ) **G J M P H F L U X I B E C O Q J N Y S Z W R T D** (కుడి)

ప్రతిదానికీ తక్షణమే ముందు ఒక అచ్చు మరియు తక్షణమే తర్వాత కూడా ఒక అచ్చు ఉండేటువంటి హల్లులు ఎన్ని ఉన్నాయి?

Ans
- ✘ A. ఒకటి
- ✔ B. మూడు
- ✘ C. నాలుగు
- ✘ D. రెండు

Q.26 ఒక కారు యొక్క రేడియేటర్ 62% యాంటీఫ్రీజ్ ద్రావణాన్ని కలిగి ఉండాలి. ఒక వాహనదారుడు 6 లీటర్ల 21% యాంటీఫ్రీజ్ కలిగి ఉన్నాడు. 62% యాంటీఫ్రీజ్ ద్రావణాన్ని తయారు చేయడానికి, అతను తన ద్రావణానికి 71% యాంటీఫ్రీజ్ ద్రవాన్ని ఎన్ని లీటర్లు కలపాలి?(2 దశాంశ స్థానాలకి సరిచేయండి)

Ans
- ✘ A. 23.51
- ✘ B. 29.31
- ✘ C. 30.46
- ✔ D. 27.33

Q.27 ఒక ధ్వని తరంగం గాలిలో f పౌనఃపున్యం మరియు λ తరంగదైర్ఘ్యం కలిగి ఉంది. జనకాన్ని మార్చకుండా, మరొక యానకంలో దాని తరంగదైర్ఘ్యం 2λ గా మారింది. అయితే ధ్వని వేగం ఏమవుతుంది?

Ans
✗ A. వేగం అలాగే ఉంటుంది
✓ B. వేగం రెట్టింపు అవుతుంది
✗ C. వేగం సగం అవుతుంది
✗ D. వేగం నాలుగు రెట్లు అవుతుంది

Q.28 ఒకవేళ + అంటే -, - అంటే ×, × అంటే ÷ మరియు ÷ అంటే + అయినచో, క్రింది సమీకరణంలో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏది వస్తుంది?

31 - 15 ÷ 22 + 153 × 9 = ?

Ans
✗ A. 420
✗ B. 450
✗ C. 490
✓ D. 470

Q.29 2026 పద్మ పురస్కారాలలో ఏ ప్రఖ్యాత భారతీయ నేపథ్య గాయని పద్మ భూషణ్ పురస్కారంతో సత్కరించబడ్డారు?

Ans
✗ A. సునిధి చౌహాన్
✗ B. కవితా కృష్ణమూర్తి
✓ C. అల్కా యాగ్నిక్
✗ D. శ్రేయా ఘోషల్

Q.30 A, B, E, F, G, H మరియు I లలో ప్రతి ఒక్కరికి ఒకే వారంలోని వేర్వేరు రోజులలో, సోమవారం నుండి ప్రారంభమై అదే వారంలోని ఆదివారం ముగుస్తున్న వారంలో పరీక్ష ఉంటుంది. F మరియు H మధ్య ముగ్గురు వ్యక్తులు మాత్రమే పరీక్ష ఉంటుంది. H మరియు E మధ్య ఒక వ్యక్తికి మాత్రమే పరీక్ష ఉంటుంది. A కి బుధవారం పరీక్ష ఉంటుంది. G కి B తర్వాత ఏదో ఒక రోజునా మరియు I కి ముందు ఏదో ఒక రోజునా పరీక్ష ఉంటుంది. F కి సోమవారం పరీక్ష ఉంటుంది. G మరియు E మధ్య ఎంత మందికి పరీక్ష ఉంటుంది?

Ans
✗ A. నలుగురు
✓ B. ఇద్దరు
✗ C. ముగ్గురు
✗ D. ఒకరు

Q.31 ఈ క్రింది శ్రేణిని పరిశీలించి క్రింది ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. (లెక్కింపు ఎడమ నుండి కుడికి మాత్రమే చేయాలి.) (అన్ని సంఖ్యలు ఒక అంకె సంఖ్యలు మాత్రమే.)
(ఎడమ) 1 3 4 6 7 3 9 7 8 5 8 3 2 4 6 6 7 3 5 9 6 7 1 3 4 8 3 (కుడి)
వీటిలో ప్రతి ఒక్కదానికీ తక్షణమే ముందు ఒక సంపూర్ణ వర్గం మరియు తక్షణమే తర్వాత ఒక బేసి అంకె ఉండేటువంటి సరి అంకెలు ఎన్ని ఉన్నాయి? (గమనిక: 1 కూడా ఒక సంపూర్ణ వర్గమే.)

Ans
✗ A. ఏదీ లేదు
✓ B. రెండు కంటే ఎక్కువ
✗ C. రెండు
✗ D. ఒకటి

Q.32 ఈ క్రింది వాటిలో ఒక అయస్కాంతం చుట్టూ ఉన్న ప్రదేశంలో రెండు అయస్కాంత క్షేత్ర బలరేఖలు ఏ బిందువు వద్ద కూడా ఖండించుకోలేకపోవడానికి గల కారణాన్ని ఉత్తమంగా వివరించేది ఏది?

Ans
✗ A. ఎందుకనగా, ఇది ఒక కొత్త అయస్కాంత ధృవాన్ని ఏర్పరుస్తుంది
✗ B. క్షేత్ర బలరేఖలు బహిరంగ వక్రాలుగా ఉంటాయని దీని అర్థం
✓ C. ఎందుకనగా, ఒక దిక్సూచి ముల్లు ఒకే సమయంలో రెండు దిశలలో చూపించాల్సి ఉంటుంది
✗ D. ఎందుకనగా, ఇది అయస్కాంత క్షేత్రాన్ని బలహీనపరుస్తుంది

black book

Q.33 ఇవ్వబడిన శ్రేణిలో '?' స్థానంలో రావాల్సినది ఏది?
5 49 88 122 151 175 ?

Ans
✗ A. 182
✗ B. 176
✗ C. 186
✓ D. 194

Q.34 భూవ్యాసార్ధం 6 cm మరియు ఎత్తు 8 cm గల ఒక ఘన వృత్తాకార శంఖువును పూర్తిగా కరిగించి, 2 cm వ్యాసార్ధం గల చిన్న ఘన గోళాలుగా తయారు చేసినప్పుడు, ఏర్పడే పూర్తి గోళాల గరిష్ట సంఖ్య ఎంత? (π = 22/7గా తీసుకోండి)

Ans
✓ A. 9
✗ B. 8
✗ C. 12
✗ D. 10

Q.35 ఈ ప్రశ్న కింద ఇవ్వబడిన ఐదు, మూడు అంకెల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది.

(ఎడమ) 592 847 316 925 684 (కుడి)

(ఉదాహరణ - 697 – మొదటి అంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)
గమనిక - అన్ని ప్రక్రియలు ఎడమ నుండి కుడికి చేయాలి.

అత్యధిక సంఖ్యలోని మూడవ అంకెను, అత్యల్ప సంఖ్యలోని రెండవ అంకెకు కలిపితే వచ్చే ఫలితం ఏమిటి?

Ans
✓ A. 6
✗ B. 12
✗ C. 4
✗ D. 11

Q.36 ఒక విద్యార్థి వద్ద మెగ్నీషియం, రాగి, అల్యూమినియం మరియు జింక్ అనే నాలుగు పట్టీలు ఉన్నాయి. వాటిలో ప్రతిదానిని ఐరన్ సల్ఫేట్ ద్రావణంలో ఉంచినట్లయితే, చర్యాశీలత శ్రేణి ఆధారంగా 'ఎటువంటి చర్య జరగదు' అని చూపేది ఏది?

Ans
✗ A. మెగ్నీషియం
✗ B. జింక్
✗ C. అల్యూమినియం
✓ D. కాపర్

Q.37 ఒక దుకాణదారుడు జూలైలో ₹100కు, ఆగస్టులో ₹80కు మరియు సెప్టెంబరులో ₹120కు చక్కెరను విక్రయించాడు. వరుసగా 10 కిలోలు, 16 కిలోలు మరియు 14 కిలోల పరిమాణంలో చక్కెరను విక్రయించినట్లయితే, ఈ నెలల్లో కిలోకు సగటు అమ్మకపు ధర ఎంత?

Ans
✗ A. ₹95
✓ B. ₹99
✗ C. ₹105
✗ D. ₹98

Q.38 ఒక నిర్దిష్ట తర్కం ప్రకారం 371 సంఖ్య 421 తో సంబంధం కలిగి ఉన్న విధంగానే, 428 సంఖ్య 478 తో సంబంధం కలిగి ఉంది. అదే తర్కం ప్రకారం, 116 సంఖ్య ఇచ్చిన ఐచ్చికాలలో దేనితో సంబంధం కలిగి ఉంటుంది?

(గమనిక: సంఖ్యలను విడివిడి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై ప్రక్రియలు చేయాలి. ఉదా. 13 కి కలపడం/13 నుంచి తీసివేయడం/13 తో గుణించడం వంటి ప్రక్రియలను 13 పై చేయవచ్చు కానీ 13ని 1 మరియు 3గా విడగొట్టి, ఆపై 1 మరియు 3లపై గణిత ప్రక్రియలు చేయడం అనుమతించబడదు.)

Ans
✗ A. 146
✗ B. 126
✗ C. 186
✓ D. 166

black

Q.39 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర-సమూహాలలో మూడు ఒక నిర్దిష్ట మార్గంలో ఒకేలా ఉండడం ద్వారా ఒక సముదాయాన్ని ఏర్పరుస్తాయి. ఆ సముదాయానికి చెందని అక్షర-సమూహం ఏది?
(గమనిక: భిన్నమైనది అక్షర-సమూహంలో హల్లులు/అచ్చుల సంఖ్య లేదా వాటి స్థానం ఆధారంగా ఉండదు.)

Ans
✗ A. UPK
✗ B. NID
✓ C. JEA
✗ D. KFA

Q.40 యశ్‌రాజ్ వయస్సు అతని కుమారుడి వయస్సుకి మూడు రెట్లు మరియు అతని కుమార్తె వయస్సు కుమారుడి వయస్సు కంటే 3 సంవత్సరాలు తక్కువ. ఒకవేళ 3 సంవత్సరాల క్రితం వీరి ముగ్గురి వయస్సుల మొత్తం 93 సంవత్సరాలు అయినచో, యశ్‌రాజ్ ప్రస్తుత వయస్సు (సంవత్సరాలలో):

Ans
✗ A. 85
✓ B. 63
✗ C. 73
✗ D. 79

Q.41 ఒక విద్యార్థికి ప్రతీదీ 80 మార్కులతో 2 పరీక్షలు మరియు ప్రతీదీ 60 మార్కులతో 3 అసైన్‌మెంట్‌లు ఉన్నట్లయితే, మార్కుల 'భారిత అంక మధ్యమం' ఎంత ఉంటుంది?

Ans
✗ A. 70
✗ B. 72
✓ C. 68
✗ D. 64

Q.42 ఇచ్చిన శ్రేణిలోని '?' స్థానంలో ఉండాల్సిన సంఖ్య ఏది?

69 60 49 36 21 ?

Ans
✗ A. 3
✓ B. 4
✗ C. 7
✗ D. 5

Q.43 సోమవారంతో మొదలై అదే వారంలో ఆదివారంతో ముగిసే ఒకే వారంలోని వేర్వేరు రోజులలో B, O, U, G, H, T మరియు S లలో ప్రతి ఒక్కరికీ ఒక పరీక్ష ఉంటుంది.
T కి శుక్రవారం పరీక్ష ఉంటుంది. U మరియు T మధ్య కేవలం ఇద్దరికి మాత్రమే పరీక్ష ఉంటుంది. H మరియు U మధ్య కేవలం నలుగురికి మాత్రమే పరీక్ష ఉంటుంది. B కి తక్షణ తర్వాత G కి పరీక్ష ఉంటుంది. S కి సోమవారం పరీక్ష ఉండదు. O మరియు Sల మధ్య ఎంతమందికి పరీక్ష ఉంటుంది?

Ans
✗ A. ఇద్దరు
✗ B. ఒకరు
✗ C. ముగ్గురు
✓ D. నలుగురు

Q.44 ఈ ప్రశ్నలో, ఒక ప్రశ్న, దాని తరువాత (I) మరియు (II) అనే సంఖ్యలతో రెండు ప్రకటనలు ఉన్నాయి. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటనలలో అందించిన సమాచారం సరిపోతుందా అని మీరు నిర్ణయించుకోవాలి. రెండు ప్రకటనలను చదివి తగిన సమాధానాన్ని నిర్ణయించండి.
5 స్తంభాలైన W, O, K, G మరియు Y లలో ఒక్కొక్కటి వేర్వేరు ఎత్తును కలిగి ఉన్నచో, వీటిలో ఏ స్తంభం పొట్టిది?
(I) K కేవలం రెండు స్తంభాల కంటే మాత్రమే పొడవైనది. W అనేది K కంటే పొట్టిది మరియు O అనేది W కంటే పొట్టిది.
(II) G అనేది Y కంటే పొడవైనది.

Ans
✗ A. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి కేవలం 'ప్రకటన II'లోని సమాచారం మాత్రమే సరిపోతుంది, కానీ 'ప్రకటన I'లోని సమాచారం మాత్రమే సరిపోదు.

✓ B. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి కేవలం 'ప్రకటన I'లోని సమాచారం మాత్రమే సరిపోతుంది, కానీ 'ప్రకటన II'లోని సమాచారం మాత్రమే సరిపోదు.

✗ C. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలలోని సమాచారం కలిపి సరిపోతుంది (కేవలం ప్రకటన I లేదా ప్రకటన II మాత్రమే కాదు).

✗ D. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలలోని సమాచారం కలిపి కూడా సరిపోదు.

Q.45 "KURBASHING" అనే పదంలోని ప్రతి అక్షరాన్నీ ఆంగ్ల అక్షర క్రమంలో అమర్చినట్లయితే, ఎన్ని అక్షరాల స్థానం(లు) మారకుండా ఉంటాయి?

Ans
✗ A. రెండు

✗ B. మూడు

✗ C. ఒకటి

✓ D. ఏమీ లేదు

Q.46 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, ఒక నిర్దిష్ట పద్ధతిలో OQTU అనేది SUXY కి సంబంధం కలిగి ఉన్న విధంగానే, EGJK అనేది IKNO కి సంబంధించింది. అదే తర్కం ప్రకారం, కింది వాటిలో FHKL అనేది దేనికి సంబంధించింది?

Ans
✗ A. JLNP

✗ B. JMNQ

✗ C. JKNP

✓ D. JLOP

Q.47 PQRS ఒక ట్రెపీజియం, దీనిలో PQ అనేది SR కి సమాంతరంగా ఉంటుంది. Q నుండి గీసిన లంబం SR ను T వద్ద కలుసుకుంటుంది. సమాంతరంగా లేని భుజాల పొడవులు PS = QR = 24 cm మరియు ∠QRT = 45° అయితే, SR నుండి PQ కి గల దూరాన్ని కనుగొనండి.

Ans
✗ A. 6 cm

✗ B. $24\sqrt{3}$ cm

✗ C. $25\sqrt{2}$ cm

✓ D. $12\sqrt{2}$ cm

Q.48 $2\,\text{cosec}^2 31° \cot^2 59° - \sin^2 31° - \sin^2 59° - \cot^2 59°$ విలువ దేనికి సమానం?

Ans
✗ A. $\cot^2 31°$

✗ B. $\tan^2 59°$

✓ C. $\sec^2 31°$

✗ D. $\sec^2 59°$

Q.49 UNLEASH అనే పదంలోని ప్రతి అక్షరాన్నీ ఆంగ్ల అక్షర క్రమంలో అమర్చినట్లయితే, ఎన్ని అక్షరాల స్థానం(లు) మారకుండా ఉంటాయి?

Ans
✗ A. మూడు

✓ B. ఒకటి

✗ C. రెండు

✗ D. సున్నా

Q.50 ఇచ్చిన శ్రేణిలో '?' స్థానంలో ఏది ఉండాలి?

34,45,67,100,144, ?

Ans
- ✗ A. 196
- ✗ B. 198
- ✗ C. 197
- ✓ D. 199

Q.51 వడ్డీ అర్ధ-సంవత్సరానికి ఒకసారి తిరిగి లెక్కించే పద్ధతిలో, ₹4,450 పై, సంవత్సరానికి 20% వడ్డీ రేటుతో, 1 సంవత్సరానికి పొందే చక్రవడ్డీని కనుగొనండి.

Ans
- ✗ A. ₹967.25
- ✓ B. ₹934.50
- ✗ C. ₹914.50
- ✗ D. ₹985.25

Q.52 ఈ ప్రశ్నలో, దిగువ ఇవ్వబడిన కోడ్లు మరియు అనుసరించే షరతుల ప్రకారం అక్షరాల కోడ్లను ఉపయోగించి సంఖ్య/చిహ్నం సమూహం కోడ్ చేయబడింది. షరతులను అనుసరించే కోడ్ల సరైన కలయిక మీ సమాధానం. షరతులేవీ వర్తించకపోతే, పట్టికలో ఇచ్చిన విధంగా సంబంధిత సంఖ్య/చిహ్నం కోసం కోడ్లను నేరుగా అనుసరించాలి.

సంఖ్య/చిహ్నం 5 @ 2 9 $ # 8 % 1 & 4 7 3 6

కోడ్ LF BARDUQHE TPKM

షరతులు –
(i) మొదటి మూలకం ఒక చిహ్నం అయితే, రెండవ మూలకాన్ని ©గా కోడ్ చేయండి.
(ii) మూడవ మూలకం ఒక చిహ్నం అయితే, ఐదవ మూలకాన్ని © గా కోడ్ చేయండి.
(iii) నాలుగవ మూలకం బేసి అంకె అయితే, మూడవ మూలకాన్ని © గా కోడ్ చేయండి.

ఈ క్రింది సంఖ్యలు మరియు చిహ్నాల సమూహానికి కోడ్ ఏమిటి?
84291

Ans
- ✓ A. UT©AH
- ✗ B. UTBAH
- ✗ C. UTBA©
- ✗ D. U©BAH

Q.53 ఈ క్రింది సంఖ్యలలో 35 మరియు 9 రెండింటితో భాగించబడేది ఏది?

Ans
- ✗ A. 32150
- ✓ B. 30870
- ✗ C. 31578
- ✗ D. 30440

Q.54 సూక్ష్మీకరించండి: $75 - \{18 \div 3 \times (4 + 2) - 5 \times 3\} + 28 \div 7$

Ans
- ✓ A. 58
- ✗ B. 52
- ✗ C. 54
- ✗ D. 56

Q.55 AB మరియు CD లు సమాంతరంగా ఉండి, ఒక PQ అనే తిర్యగ్రేఖ AB మరియు CD లను వరుసగా E మరియు F బిందువుల వద్ద ఖండించినప్పుడు, ∠PEB = 69° గా ఉండి, ∠BEG = 33° మరియు ∠GFE = 17° అయ్యేట్లు AB మరియు CD ల మధ్య G అనే బిందువు ఉన్నట్లయితే, ∠EGF కొలత ఎంత?

Ans
- ✗ A. 86°
- ✗ B. 93°
- ✗ C. 71°
- ✓ D. 85°

Blackbook

Q.56 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర సమూహ జతలలో మూడు ఒక నిర్దిష్ట మార్గంలో ఒకేలా ఉండి, ఒక సముదాయంగా ఏర్పడుతాయి. ఆ సముదాయానికి చెందనిది ఏది?
(గమనిక: బిన్నమైనది హల్లులు/అచ్చుల సంఖ్య లేదా అక్షరాల సమూహంలో వాటి స్థానం ఆధారంగా ఉండదు)

Ans
- ✗ A. RP–LJ
- ✗ B. XV–RP
- ✗ C. DB–XV
- ✓ D. IG–BC

Q.57 క్రింది వాటిలో ఏ పరిస్థితి గరిష్ట కిరణజన్య సంయోగక్రియకు అనుకూలంగా ఉంటుంది?

Ans
- ✓ A. అధిక కాంతి తీవ్రత, తగినంత CO_2, అనుకూల ఉష్ణోగ్రత
- ✗ B. అధిక ఆక్సిజన్, అల్ప కాంతి తీవ్రత, అధిక ఉష్ణోగ్రత
- ✗ C. తక్కువ కాంతి తీవ్రత, అల్ప CO_2, అల్ప ఉష్ణోగ్రత
- ✗ D. అల్ప CO_2, అధిక కాంతి తీవ్రత, అనుకూల ఉష్ణోగ్రత

Q.58 16 cm వ్యాసం మరియు 21 cm ఎత్తు కలిగిన స్థూపం యొక్క ఘనపరిమాణం ఎంత?

$$\pi = \frac{22}{7}$$

Ans
- ✓ A. 4224 cm^3
- ✗ B. 4189 cm^3
- ✗ C. 4311 cm^3
- ✗ D. 4182 cm^3

Q.59 ఈ ప్రశ్న కింది పదాలపై ఆధారపడి ఉంటుంది.
MAT COP RUG DEN
ఇచ్చిన ప్రతి పదంలోనూ, ఆంగ్ల అక్షర క్రమంలో ప్రతి అచ్చును దానికి తక్షణమే తర్వాత వచ్చే అక్షరంతోనూ మరియు ప్రతి హల్లును దానికి తక్షణమే ముందు అవ్వే అక్షరంతోనూ మార్చినచో, ఈ విధంగా ఏర్పడిన అక్షర సమూహాలలో, ఎన్నింటిలో అచ్చు ఏదీ ఉండదు?

Ans
- ✗ A. 2
- ✓ B. 3
- ✗ C. 4
- ✗ D. 1

Q.60 ఒకవేళ 7 sin y + cos y = $\sqrt{4}$ sin y అయినచో, tan y విలువను కనుగొనండి.

Ans
- ✗ A. $-\frac{1}{4}$
- ✗ B. $-\frac{1}{1}$
- ✗ C. $-\frac{1}{13}$
- ✓ D. $-\frac{1}{5}$

Q.61 'A' అంటే '÷', 'B' అంటే '×', 'C' అంటే '+' మరియు 'D' అంటే '−' అయితే, ఈ క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏది వస్తుంది?
39 B 4 A 3 C 27 D 41 = ?

Ans
- ✗ A. 40
- ✓ B. 38
- ✗ C. 36
- ✗ D. 39

black book

Q.62 ఈ ప్రశ్నలో, కింద ఇవ్వబడిన కోడ్‌లు మరియు తదుపరి షరతుల ఆధారంగా అక్షర కోడ్‌లను ఉపయోగించి ఒక సంఖ్యలు/చిహ్నాల సమూహానికి కోడ్ ఇవ్వబడింది. ఆ షరతులకు అనుగుణంగా ఉండే సరైన కోడ్‌ల కలయికే మీ సమాధానం. ఒకవేళ ఏ షరతులూ వర్తించకపోతే, పట్టికలో ఇచ్చిన విధంగా సంబంధిత సంఖ్య/చిహ్నం యొక్క కోడ్‌లను నేరుగా అనుసరించాలి.

సంఖ్య/చిహ్నం 3 @ 8 # 1 % 6 & 9 $ 2 + 57

కోడ్ KT AMHP BF WRDULQ

షరతులు –
(i) మొదటి మూలకం ఒక సంఖ్య మరియు చివరి మూలకం ఒక చిహ్నం అయితే, ఆ మొదటి మరియు చివరి మూలకాల కోడ్‌లను పరస్పరం మార్చండి.
(ii) మూడవ మూలకం సరి సంఖ్య అయితే, మొదటి మూలకం ©గా కోడ్ చేయబడుతుంది.
(iii) మూడవ మూలకం ఒక చిహ్నం అయితే, చివరి మూలకం మొదటి మూలకం యొక్క కోడ్‌తో కోడ్ చేయబడుతుంది.

ఈ క్రింది సంఖ్యలు మరియు చిహ్నాల సమూహానికి కోడ్ ఏమిటి?
958+1

Ans
- ✗ A. ©LWUH
- ✗ B. WLAUH
- ✗ C. ©LAUW
- ✓ D. ©LAUH

Q.63 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, ఒక నిర్దిష్ట పద్ధతిలో **BWDK** అనేది **FAHO** కి సంబంధించినది. అదే మార్గంలో, **MLGI** అనేది **QPKM** కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరిస్తూ, ఈ క్రింది వాటిలో దేనికి **NKHO** సంబంధించినది?

Ans
- ✓ A. ROLS
- ✗ B. SPMT
- ✗ C. OMKS
- ✗ D. ROLT

Q.64 **P, Q మరియు R** అనే ముగ్గురు వ్యాపార భాగస్వాములు ఒక వ్యాపారంలో వరుసగా **₹4,40,000, ₹1,50,000** మరియు **₹2,00,000** పెట్టుబడులు పెట్టారు. లాభాన్ని పంచుకునే ముందు, వారి పెట్టుబడులపై సంవత్సరానికి **5%** వడ్డీని పొందే హక్కు వారికి ఉంది. పెట్టుబడిపై వడ్డీ చెల్లించిన తర్వాత మిగిలిన లాభాన్ని వారి పెట్టుబడుల నిష్పత్తిలో పంచుకోవాలి. సంవత్సరం చివరలో వారికి మొత్తం **₹1,11,232** లాభం వచ్చింది. అయితే, **R** కు లభించిన లాభం వాటా ఎంతో కనుగొనండి.

Ans
- ✗ A. ₹35,620
- ✓ B. ₹28,160
- ✗ C. ₹18,160
- ✗ D. ₹47,452

Q.65 **A, B, C, D** మరియు **E** లు వేర్వేరు మార్కులు సాధించారు. **C** సరిగ్గా ముగ్గురు వ్యక్తుల కంటే ఎక్కువ మార్కులు సాధించాడు. **A** అనువ్యక్తి **D** కంటే తక్కువ మార్కులు సాధించాడు మరియు **D** అనువ్యక్తి **E** కంటే తక్కువ మార్కులు సాధించాడు. **B** కంటే ఒకరు మాత్రమే తక్కువ మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించినది ఎవరు?

Ans
- ✗ A. A
- ✗ B. B
- ✗ C. C
- ✓ D. E

Q.66 ఈ ప్రశ్న కింద ఇవ్వబడిన ఐదు మూడు అంకెల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది.

(ఎడమ) 147 158 126 139 197 (కుడి)

(ఉదాహరణ-697 – మొదటి అంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)

గరిష్ట సంఖ్యలోని మూడవ అంకెను, కనిష్ట సంఖ్యలోని రెండవ అంకెకు కలిపితే వచ్చే ఫలితం ఎంత?

Ans
- ✔ A. 9
- ✘ B. 6
- ✘ C. 5
- ✘ D. 8

Q.67 ఒక వ్యక్తి 2 సంవత్సరాల కాలానికి సంవత్సరానికి 10% బారు వడ్డీ రేటుతో ₹56,500 పెట్టుబడి పెడతాడు. 2 సంవత్సరాల చివరిలో అతను ఎంత మొత్తం పొందుతాడో కనుగొనండి(₹ లలో).

Ans
- ✘ A. 64,080
- ✘ B. 67,080
- ✘ C. 64,800
- ✔ D. 67,800

Q.68 క్రింది అక్షర శ్రేణిని పరిశీలించి, దాని క్రింది ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. ఎడమ నుండి కుడికి మాత్రమే లెక్కించాలి.

(ఎడమ) A H D E Z C K W L R N G D O E Y U L B J E A R Z N U H S O (కుడి)

ప్రతిదానికి తక్షణ ముందు ఒక హల్లు మరియు తక్షణ తరువాత ఒక హల్లు కలిగి ఉన్నటువంటి అచ్చులు ఎన్ని ఉన్నాయి?

Ans
- ✘ A. నాలుగు
- ✘ B. ఒకటి
- ✔ C. మూడు
- ✘ D. రెండు

Q.69 స్టాన్ మరియు బెనెడిక్ట్‌ల వయస్సుల మొత్తం 98 సంవత్సరాలు కలవు. నాలుగు సంవత్సరాల క్రితం, బెనెడిక్ట్ వయస్సు అప్పటి స్టాన్ వయస్సులో సగం ఉండేది. అయిన ప్రస్తుతం స్టాన్ వయస్సు ఎంత (సంవత్సరాలలో)?

Ans
- ✘ A. 63
- ✘ B. 68
- ✔ C. 64
- ✘ D. 62

Q.70 ఒక 'సంచి ధర' అనేది జనవరిలో 15% మరియు ఫిబ్రవరిలో 5% పెంచినప్పుడు, ఒకవేళ అసలు ధర ₹800 అయినట్లైతే, ఈ రెండు పెంపుదలల తర్వాత దాని ధర ఎంత ఉంటుంది?

Ans
- ✘ A. ₹900
- ✘ B. ₹960
- ✘ C. ₹1000
- ✔ D. ₹966

Q.71 GIMLETS అనే పదంలోని ప్రతి అచ్చు ఆంగ్ల అక్షరమాల క్రమంలో దాని తక్షణ తర్వాత వచ్చే అక్షరానికి మార్చబడుతుంది మరియు ప్రతి హల్లు ఆంగ్ల అక్షరమాల క్రమంలో దాని తక్షణ ముందు వచ్చే అక్షరానికి మార్చబడుతుంది. అలా ఏర్పడిన కొత్త అక్షరాల సమూహంలో ఎన్ని అక్షరాలు ఖచ్చితంగా రెండుసార్లు కనిపిస్తాయి?

Ans
- ✘ A. 3
- ✘ B. 0
- ✘ C. 2
- ✔ D. 1

blackbook

Q.72 ఒక కారు 5 గంటల్లో 840 km దూరాన్ని ప్రయాణించగలదు. ఒక రైలు వేగం కారు వేగానికి రెట్టింపు ఉంటుంది. ఈ రైలు వేగంలో మూడింట ఒక వంతు అనేది బైక్ వేగానికి సమానం అయితే, బైక్ 3 గంటల్లో ఎంత దూరం ప్రయాణిస్తుంది?

Ans
- ✗ A. 329 km
- ✓ B. 336 km
- ✗ C. 339 km
- ✗ D. 331 km

Q.73 7-అంకెల సంఖ్య 54A177B అనేది 12 చే భాగించబడుతుంది. (A + B) యొక్క కనిష్ట విలువ ఎంత?

Ans
- ✓ A. 3
- ✗ B. 7
- ✗ C. 6
- ✗ D. 4

Q.74 A, B, C, I, J, K మరియు L అనే ఏడుగురు వ్యక్తులు ఉత్తరాభిముఖంగా ఒక వరుసలో కూర్చున్నారు.
Cకి కుడివైపున ఎవరూ కూర్చోలేదు. C మరియు I మధ్య ముగ్గురు వ్యక్తులు మాత్రమే కూర్చున్నారు. I మరియు B మధ్య ఇద్దరు వ్యక్తులు మాత్రమే కూర్చున్నారు. Kకి ఎడమవైపున మూడవ స్థానంలో J కూర్చున్నాడు. Kకి తక్షణ కుడివైపున L కూర్చున్నాడు. A మరియు B మధ్య ఎంతమంది వ్యక్తులు కూర్చున్నారు?

Ans
- ✗ A. నలుగురు
- ✗ B. ఒకరు
- ✗ C. ఇద్దరు
- ✓ D. ముగ్గురు

Q.75 ఒక నిర్దిష్ట తర్కాన్ని అనుసరిస్తూ 30 అనేది 298కి, అదే తర్కాన్ని అనుసరిస్తూ 7 అనేది 68కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరిస్తూ క్రింది వాటిలో 14 దేనికి సంబంధించినది?
(గమనిక: సంఖ్యలను విడి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై మాత్రమే పరిక్రియలను నిర్వహించాలి. ఉదా: 13కి కలపడం/13 నుంచి తీసివేయడం/13తో గుణించడం వంటి పరిక్రియలను 13పై చేయవచ్చు, కానీ 13 ని 1 మరియు 3 గా విడగొట్టి ఆపై 1 మరియు 3 లపై ప్రరిక్రియలను నిర్వహించడం అనుమతించబడదు.)

Ans
- ✓ A. 138
- ✗ B. 140
- ✗ C. 136
- ✗ D. 139

Black book